మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

ఆత్మకూర్.ఎస్: అనసూర్యమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జనవరి 10: మండలంలోని తాళ్లకాంపాడ్ మాజీ ఎంపీటీసీ ముదిరెడ్డి ఉజ్వలసంతోశ్‌రెడ్డి నానమ్మ, మాజీ సర్పంచ్ ముదిరెడ్డి చంద్రకళరమణారెడ్డి మాతృమూర్తి ముదిరెడ్డి వీరమ్మ శుక్రవారం మృతిచెందారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి వీరమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు రమణారెడ్డి, గన్నారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన గగ్గినపల్లి వెంకటరెడ్డి మాతృమూర్తి అనసూర్యమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె భౌతికకాయాన్ని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, బత్తుల ప్రసాద్, ముద్దం మధుసూదన్‌రెడ్డి, కొండేటి రవీందర్ రెడ్డి, అనిల్‌రెడి పాల్గొన్నారు.

చర్చిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కూచిపూడిలో చర్చిని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎంపీపీ కవిత

కోదాడ రూరల్, జనవరి 10: మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డితో కలిసి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సురేశ్ నాయుడు, ఫాదర్ లాజర్‌ఫాల్, కూచిపూడి తండా మాజీ సర్పంచ్ బాబురావు, వెంకట నారాయణ, సాయి, మట్టయ్య, కోటయ్య, దేవయ్య, వెంకటరత్నం పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి : సీడీపీఓ వెంకటలక్ష్మి

నేరేడుచర్ల: రామాపురం అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, జనవరి 10: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని హుజూర్‌నగర్ సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, అంగన్‌వాడీ టీచర్లు ప్రీతి, అన్నమ్మ, ఆశ కార్యకర్త విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి..

మోతె: మండల కేంద్రం మోతెలోని అంగన్‌వాడీ కేంద్రం-2 విద్యార్థులకు శుక్రవారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

సూర్యాపేట రూరల్, జనవరి 10: భక్తుల నుంచి ఆలయ అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడిన అర్చకుడు నందయ్య అలియాస్ నందీశ్వర శర్మపై చర్యలు తీసుకోవాలని విశ్రాంత అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గంగాధర సత్యనారాయణ సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలమర్రి ఎరకేశ్వరాలయంలో అర్చకుడిగా పనిచేసిన నందయ్య ఆలయ అభివృద్ధి పేరుతో సుమారు కోటిన్నర రూపాయలకు పైగా భక్తుల నుంచి వసూలు చేశారని తెలిపారు. గత ఆగస్టు నెలలో గ్రామపెద్దల సమక్షంలో నందయ్యను నిలదీయగా 3 రోజుల్లో నిధుల లెక్క చెబుతానని రాత్రికి రాత్రే పరారైనట్లు తెలిపారు. ఇటీవల మళ్లీ తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తూ ఆలయంలో పనిచేస్తున్న సంతోశ్‌శర్మపై దౌర్జన్యం చేసి గుడి తాళం చేతులు లాక్కున్నారని వెల్లడించారు. నందయ్యపై చర్యలు తీసుకోవాలని, ఆయనతో పాటు భార్య, కుమారుడి మొత్తం అకౌంట్ల స్టేట్‌మెంట్లు తీసి, విచారణ జరిపి వసూలు చేసిన డబ్బులను ఆలయ అభివృద్ధికి వినియోగించాలన్నారు.

బీఆర్ఎస్ కలకోవ గ్రామశాఖ ఎన్నిక

నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న మండలాధ్యక్షుడు రమేశ్

మునగాల, జనవరి 10: మండల పరిధిలోని కలకోవలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖను మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేశ్, మండల నాయకుడు సుంకరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెల్లకొండ వెంకన్న, ఉపాధ్యక్షులుగా దొంతగాని లింగయ్య, తొండల లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా మండవ వీరబాబు, సహాయ కార్యదర్శులుగా ముదిగొండ సైదయ్య, అవరేసి సోమయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల ఉపేందర్ రావు, వెంకట్‌రెడ్డి, ఉడుం కృష్ణ, ఇంద్రశేఖర్ రెడ్డి, కాసాని మల్లయ్య, అనంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). MAHINDRA ALFA DX PASENGER BS-IV, TS29T 8855 MODEL : 2018, 2). APE CITY NXT+ CNG BS-VI, TS29TB 8246 MODEL : 2023, 3). APE XTRA LDX CLS BS-VI TS29TB 9384 MODEL: 2023.
Cell:7337351819
D.No. 797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad - 508206

CHANGE OF NAME
★ I, PODISETI YELLAIAH, S/o. DEVULU, R/o. KATTANGUR (Vi & Mdl), Nalgonda District, Telangana State - 508205.IHave changed my name as PODISETI YELLESH, S/o. PODISETI DEVULU.

డాక్యుమెంట్స్ పోయినవి
★ బండారు పార్శ్వతమ్మ, W/o. వెంకన్న, R/o. ఇ.నెం. 8-31, గాంధీబజార్, దేవరకొండ గ్రామం & మండలం, నల్లగొండ జిల్లా. నాకు సంబంధించిన ప్లాటు ఒరిజినల్ రిజిస్ట్రర్డ్ దస్తావేజు నెం. 1425/1997 గలది నేను పాత ఇంటి నుండి కొత్త ఇంటికి మారుతున్న సందర్భంగా పోయినది. దొరికినవారు సంప్ర : 9848884797

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | యాదగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | పోచంపల్లి : 9182777638

పండుగ పూట వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, జనవరి 10: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అధిక వేగంతో, నిద్రమత్తులో వాహనాలను నడపొద్దని కోరారు. రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దని తెలిపారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65 విస్తరణ పనులు, మరమ్మతులు జరుగుతున్నందున నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తప్పుడు మార్గంలో వాహనాలు నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపినా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100, సూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 87126 86026కు సమాచారం ఇవ్వాలన్నారు.

డీఎస్పీ కార్యాలయ తనిఖీ..

సూర్యాపేట డీఎస్పీ కార్యాలయాన్ని ఎస్పీ సందర్శించారు. సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కార్యాలయ రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. కేసులు, ఫిర్యాదులు పెండింగ్ ఉండకుండా పూర్తిచేయాలని సూచించారు. డీఎస్పీ రవి, మునగాల సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, డీసీఆర్‌బీ ఎస్ఐ యాకూబ్, ఎస్పీ సీసీ సందీప్, డీసీఆర్‌బీ సిబ్బంది అంజన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద స్థల పరిశీలన..

చివ్వెంల మండలంలోని ఐలాపురం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని ఎస్పీ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను సూర్యాపేట డీఎస్పీ రవిని అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

అనంతగిరి: మొగలాయికోటలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి, జనవరి 10: మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వాయిలసింగారంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, వాయిలసింగారం, అమీనాబాద్, అనంతగిరి, బొజ్జగూడెంతండాలో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణం, కృష్ణాపురం-మొగలాయికోట, ఖానాపురం-గోల్‌తండా మధ్య బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ హిమబిందు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ ఉమ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: స్థానిక బాలాజీనగర్‌లోని వైకుంఠధామంలో మార్తి లక్ష్మీనరసయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మార్తి శివకృష్ణప్రసాద్ సహకారంతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన కోల్డ్ ఛాంబర్ గదులను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రారంభించారు. గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ స్వామినాయక్ పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. 11 మందికి గాయాలు

కోదాడ రూరల్, జనవరి 10: ఆటో బోల్తాపడి 11 మందికి గాయాలైన ఘటన పట్టణ పరిధి శ్రీరంగాపురం శివారులో 65వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిపాలెం గ్రామానికి చెందిన 11 మంది భక్తులు కోదాడ మండలంలోని ఎర్రవరంలో బాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆటో శ్రీరంగాపురం గ్రామ శివారుకు చేరుకోగానే బోల్తాపడింది. ఆటోలో అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉండడంతో హ్యాండిల్ తిరగక పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మందికి స్వల్ప గాయాలు కాగా, మహాలక్ష్మి అనే మహిళకు తీవ్రగాయాలు కావడంతో తొలుత కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

'ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి'

అభివాదం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడుచర్ల, జనవరి 10: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన 'వెయ్యి గొంతులు- లక్ష డప్పుల' రథయాత్ర శుక్రవారం రాత్రి నేరేడుచర్లకు చేరింది. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రథయాత్రలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, నాయకులు ఎడవల్లి చంద్రయ్య, రణపంగ నాగయ్య, భరత్, సునీల్, అరుణ్, నాగరాజు, పున్నయ్య, రాజేశ్, ఉపేందర్, భిక్షం, నగేశ్, బట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ రవీందర్ నాయక్

నేరేడుచర్ల, జనవరి 10: యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ సూచించారు. శుక్రవారం స్థానిక ఫినాకిల్ హైస్కూల్‌లో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పోలీస్ కళాజాత బృందంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంక్ లావాదేవీలు, ఏటీఎం కార్డ్, ఓటీపీ వివరాలు అపరిచితులకు తెలపొద్దని అన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగంగా వాహనాలను నడపొద్దని పేర్కొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ఆత్మకూర్.ఎస్: మోడల్ స్కూల్‌లో భోగి వేడుకలు

నూతనకల్: విజయమేరి పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 10: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రం నూతనకల్‌లోని విజయమేరి పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సబీన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

నూతనకల్, జనవరి 10: మండల పరిధి బిక్కుమళ్ల గ్రామంలో శుక్రవారం 500 మోపుల గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన సమ్మెట సుధాకర్ అనే వ్యక్తి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్న గడ్డివాము దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పంటించారని సుధాకర్ ఆరోపించారు.

వికాస్ ఫార్మసీ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

సూర్యాపేట రూరల్, జనవరి 10: స్థానిక రాయినిగూడెం గ్రామ సమీపంలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫార్మసీ కళాశాలల సంఘం అధ్యక్షుడు కె. రామదాసు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

నేరేడుచర్ల, జనవరి 10: మండలంలోని కల్లూరు గ్రామంలో ఈ నెల 11, 12 తేదీల్లో చలసాని రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు జరుపుతున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.500గా నిర్ణయించినట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.30,016, రెండో బహుమతిగా రూ.25,016, మూడో బహుమతిగా రూ. 20,016, నాలుగు రూ. 17,016, ఐదు రూ.15,016, ఆరు రూ.12,016, ఏడు రూ.10,016, ఎనిమిది రూ.8,016, తొమ్మిదో బహుమతిగా రూ.7,016 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 62817 02134, 63029 53874 నంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

● ఎంఈఓ సైదానాయక్

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 10: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈఓ సైదానాయక్ సూచించారు. శుక్రవారం మండల పరిధి కరక్కాయలగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రామినేని నర్సయ్య జ్ఞాపకార్థం రామినేని వీరస్వామి బహూకరించిన క్రీడా దుస్తులను ఎంఈఓ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు బొల్లం వెంకటేశ్వర్లు, అంకతి అప్పయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మైసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నేరేడుచర్ల, జనవరి 10: మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ గోపాల్ శుక్రవారం ప్రారంభించారు. రూ.6 లక్షలతో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు పాల్గొన్నారు.

'ఆశ వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి'

పెన్‌పహాడ్, జనవరి 10: ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆశ వర్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశ వర్కర్లను ఏఎన్ఎంలుగా ప్రమోట్ చేయాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అనంతరం డాక్టర్ ప్రవంతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

● డీఐఈఓ భానునాయక్

నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న డీఐఈఓ భానునాయక్

ఆత్మకూర్.ఎస్, జనవరి 10: ఇంటర్ ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని డీఐఈఓ భానునాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం మండల పరిధిలోని మోడల్ స్కూల్, కేజీబీవీతో పాటు నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై అధ్యాపకులు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దారా పాండయ్య, అధ్యాపకులు గునగంటి వెంకటేశ్వర్లు, వొట్టిపెల్లి దశరథ, పొన్నోజు అశోక్, బల్లెం లక్ష్మయ్య, నాగార్జున, లైబ్రేరియన్ గురువారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గరిడేపల్లి, జనవరి 10: మండలంలోని కల్మల్‌చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉన్నతాధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జె.రవి, వెంకటరెడ్డి, సీహెచ్.పుష్పలత, విజయకుమారి, బి.నాగయ్య, సైదిరెడ్డి, విజయలక్ష్మి, ఎల్లయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన వైద్యాధికారులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 10: మండల పరిధి ఏపూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వైద్యాధికారులు శుక్రవారం సందర్శించి జాతీయ నాణ్యత హామీ ప్రణాళిక అసెస్‌మెంట్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు, నేషనల్ హెల్త్ ప్రోగ్రాంల నిర్వహణ, సీజనల్ వ్యాధుల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల రాష్ట్ర కన్సల్టెంట్ రాధిక, జిల్లా ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వరి, మండల వైద్యాధికారి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

'భూమి లేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి'

సూర్యాపేట, జనవరి 10: భూమి లేని వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు చేసిన వారి జాబ్‌కార్డు ఆధారంగా ఈ సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మట్టిపల్లి సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న, ఆవుల నాగరాజు, కాసాని కిశోర్, నవీన్, వెంకటేశ్వర్లు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయాలి'

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్, జనవరి 10: ఈ నెల 18వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రెండు ఐఎఫ్‌టీయూ(ఇఫ్టూ) సంఘాల విలీన సభను జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట నాగయ్య, దేశోజు మధు, మున్నా అశోక్, మురగుండ్ల మధు, రవి, శ్రీను, వెంకన్న, దేవేందర్, మురళి, సందీప్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకంపై రైతుల అభ్యంతరం

హుజూర్‌నగర్, జనవరి 10: చింతలపాలెం మండలంలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి 40 మందికి పైగా రైతులు శుక్రవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో తమ అభ్యంతరాలపై వినతిపత్రం అందజేశారు. తమ భూముల గుండా పైప్‌లైన్ పోతున్నందున, దానికి బాధిత రైతులందరూ వ్యతిరేకమన్నారు. 2013లో శివగంగా ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎటువంటి నష్టపరిహారం తీసుకోకుండానే తమ భూముల నుంచి పైప్‌లైన్ వేయనిచ్చామని, దానివల్ల 10 ఏళ్లుగా పంట నష్టపోతున్నామని పేర్కొన్నారు. మళ్లీ కొత్తగా పైప్‌లైన్ వేస్తే తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. అనంతరం ఎత్తిపోతల పథకాన